క్లుప్తంగా

ఎంపీని కలిసిన నాయకులు



ఎంపీని సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఎంపీ వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ గౌరవ సలహాదారు ఆదాలత్ నరేందర్, గౌరవాధ్యక్షుడు వెంపటి ఉపేందర్, అధ్యక్షుడు నునావత్ కిషన్, కార్యదర్శి ఎస్‌కె.జానీ, ఉపాధ్యక్షులు బూర్ల కృష్ణ, ఎస్‌కె.రహీం, సంయుక్త కార్యదర్శి గిరి, కార్యవర్గ సభ్యులు ముదిశెట్టి రామ్మూర్తి, నామాల నరసింహారావు, భద్రం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దిలీప్ కుమార్, స్వామి, చిట్టిబాబు, శేఖర్‌రెడ్డి, అంజయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని గాంధీచౌక్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ 11 కేవీ మోతీనగర్ ఫీడర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా మంగళవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1 ఏఈ క్రాంతి సింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎస్‌ఆర్ రోడ్, హనుమాన్ టెంపుల్ రోడ్, మోతీనగర్, పీసీకె తోట, త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్, గాంధీనగర్, గాంధీగంజ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని మమతరోడ్డులో సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా మంగళవారం పోలీస్ కాలనీ, వరదయ్యనగర్, రాధాకృష్ణ నగర్ తదితర ప్రాంతాలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అంతరాయం ఉంటుందని సెక్షన్ ఏఈ చావా లక్ష్మణ్ తెలిపారు.

మోటార్లలో కాపర్ వైరు చోరీ

కూసుమంచి: మండలంలోని గోపాలరావుపేటలో ఐదుగురు రైతులకు చెందిన మోటార్లలోని కాపర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఆదివారం రాత్రి ఈ ఘటన జరగగా, సోమవారం ఉదయం పొలాలకు వెళ్లిన బాధిత రైతులు గుర్తించారు. గతంలోనూ పలువురి రైతుల మోటార్లను ధ్వంసం చేసి కాపర్ వైర్ చోరీ చేసినందున పోలీసులు నిఘా పెంచాలని కోరుతున్నారు.

జేసీబీ, టిప్పర్ సీజ్

తిరుమలాయపాలెం: మండలంలోని మహ్మదాపురం రెవెన్యూ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్న జేసీబీని సోమవారం మైనింగ్ అధికారులు సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. అదే విధంగా రమణాతండా పరిధిలో మట్టి తోలకాలు చేస్తున్న టిప్పర్‌ని కూడా సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

ఖమ్మంఅర్బన్: టీడీపీ సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని, సభ్యత్వం తీసుకున్న వారికి రూ.2 లక్షలుగా ఉన్న బీమాను రూ.5 లక్షలకు పెంచినట్లు పార్టీ పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయం సోమవారం ఆయన టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. సభ్యత్వం కోసం ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. నాయకులు కనగాల సాంబశివరావు, కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, మల్లాది హన్మంతరావు, ఆరెం వరలక్ష్మి, రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, మల్లంపాటి అప్పారావు, చావా రామారావు, చేకూరి శేఖర్‌బాబు, దోమందుల సామిల్, స్వామి, చెన్నయ్య, తాత సుధాకర్, మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

తొలి అమరుడు కొమరయ్య

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని పలువురు కొనియాడారు. సోమవారం నగరంలో జెడ్పీ మీటింగ్ హాలులో కొమరయ్య ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ సాధిక్‌అలీ, దొడ్డి కొమరయ్య నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... కొమరయ్య జీవిత చరిత్ర సినిమాగా తీస్తున్నట్లు తెలిపారు. దర్శకులు సేనాపతి, డాక్టర్ ఖజరుల్లా, బుచ్చయ్య, రాజుగౌడ్, లక్ష్మి ఉన్నారు.

పరామర్శ..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి రాణి ప్రమీల మరణించగా మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. బీఆర్‌ఎస్ వైరా రూరల్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, నాయకులు గొడ్డేటి మాధవరావు, ప్రసాద్ రావు, రవి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పోటీ పరీక్షలకు స్పెల్‌బీ దోహదం



సర్వజ్ఞలో పరీక్షను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్, సాక్షి బ్రాంచ్ మేనేజర్ మోహన్‌కృష్ణ



ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో స్పెల్ బీ పరీక్షను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ జాఫర్, సాక్షి ఉద్యోగులు

- విజయవంతంగా సాక్షి 'స్పెల్ బీ'
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థుల ఉన్నతికి పోటీ పరీక్షలు దోహదపడతాయని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీ.నాగేంద్రకుమార్, నీలిమ, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ మతిన్ అన్నారు. సాక్షి మీడియా ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని పాఠశాలల్లో 'స్పెల్ బీ' పరీక్ష నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు పోటీ పరీక్షలపై అవగాహన ఉండేలా సాక్షి మీడియా 'స్పెల్ బీ' నిర్వహించటం అభినందనీయమన్నారు. తరగతుల వారీగా కేటగిరీలుగా విభజించటం ద్వారా వారికి కొత్తకొత్త అంశాలు తెలిసే అవకాశం ఉందన్నారు. నగరంలోని సర్వజ్ఞ స్కూల్, న్యూ విజన్ స్కూల్, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, బ్లూమింగ్ మైండ్స్ స్కూల్, మిలీనియం హైస్కూల్, బ్లూసమ్స్ స్కూల్, బీబీఎం స్కూల్, రెజొనెన్స్ ఇన్ఫో, రెజొనెన్స్ శ్రీ నగర్‌కాలనీ స్కూల్, త్రివేణి ప్రైమరీ, త్రివేణి హైస్కూల్, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ స్కూల్, నిర్మల్ హృదయ్ స్కూల్స్‌లో పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాక్షి ఖమ్మం యూనిట్ బ్రాంచ్ మేనేజర్ మోహనకృష్ణ, ఈవెంట్ ఆర్గనైజర్ వేణు, యాడ్స్ ఇన్‌చార్జ్ శేషు, సాక్షి సిబ్బంది ఏ.వీ.రామారావు, ఆర్.రాజు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉపయోగం



సాక్షి 'స్పెల్ బీ' పరీక్ష రాయటం ఆనందంగా ఉంది. ఈ పరీక్షతో భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలను సులభంగా రాసేందుకు దోహదపడుతుందనే నమ్మకం కలిగింది. పోటీ పరీక్షలను ఏ విధంగా రాయాలనే అవగాహన వచ్చింది. సాక్షి మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు.

– ఎం.వైష్ణవి, 5వ తరగతి, త్రివేణి స్కూల్

అవగాహన వచ్చింది



స్పెల్ బీ పరీక్ష రాయటం మంచిగా అన్పించింది. పోటీ పరీక్షలు ఏ విధంగా రాయాలనేది ఒక అవగాహన వచ్చింది. దీంతో నాకు పరీక్షలపై భయం పోయింది. సాక్షి మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష భవిష్యత్‌లో ఉపయోగపడుతుంది.

– జి.జశ్వంత్‌కుమార్, 1వ తరగతి, రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్

కొత్త పదాలు తెలిసాయి



స్పెల్ బీతో కొత్త పదాలు తెలిసాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఇలాంటి పరీక్షలు దోహదపడతాయి. పోటీ పరీక్షలను రాసే విధానం తెలిసింది. పరీక్ష సులభంగా రాయగలిగాను. దీంతో ఇలాంటి పరీక్షలు మరిన్ని నిర్వహిస్తే విద్యార్థుల్లో ఉన్న భయం పోతుంది.

– రీష్మ కుమారి, 9వ తరగతి, హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ స్కూల్

సమయపాలన తెలిసింది



స్పెల్ బీ పరీక్షతో కొత్త విషయాలు తెలియటంతో పాటు సబ్జెక్ట్‌పై మరింత అవగాహన వచ్చింది. పరీక్ష సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలిసింది. ప్రశ్నాపత్రం తీసుకున్న సమయం నుంచి ముగింపు వరకు ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలనే విషయం తెలిసింది.

– బి.రిషిక, 7వ తరగతి, న్యూవిజన్ స్కూల్

'రాష్ట్రంలో కనుమరుగవుతున్న బీఆర్‌ఎస్'



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

నేలకొండపల్లి: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ కనుమరుగైపోతుందని బీజేపీ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఆరుగ్యారంటీలు ఎప్పటి వరకు అమలు చేస్తారని ప్రశ్నించారు. పేద వారి ఇళ్లు కూలగొట్టే ప్రభుత్వంను ఎక్కడా చూడలేదని, మూసీ వద్ద ఇళ్లు కూలగొట్టే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి ఇంటింటా వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం మండల సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు మన్నె కృష్ణారావు, వేలిగేటి గిరి, వెంకటేష్, సతీష్, పురాణం దివాకర్, కొండ హర్ష, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నాటక సమాజాల సమాఖ్య కమిటీ ఏర్పాటు

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర కమిటీ అనుబంధంగా జిల్లా కమిటీని సోమవారం ఖమ్మం నగరంలోని బాలభవన్‌లో ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బరాజు, కొండపల్లి జగన్మోహన్ రావుల సారథ్యంలో అధ్యక్షుడిగా ముల్లంగి గాబ్రియోల్, ప్రధాన కార్యదర్శిగా వనం అప్పాజీ, ఉపాధ్యక్షుడిగా బొడ్డు బొందయ్య, సహాయ కార్యదర్శిగా గుడిమెట్ల రామారావు, ప్రచార కార్యదర్శిగా వై.రాజేశ్వరరావు, కోశాధికారిగా ఖాదర్ బాబు, కార్యవర్గ సభ్యులుగా టి.కిషోర్ రెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షులుగా పుతుంబాక కృష్ణ ప్రసాద్, తాటికొండల నరసింహారావు, గౌరవ సలహాదారులుగా కంచి దయానంద భూషణ్, ముక్తి భాస్కర్ రావు, ప్రసాద్ బాబులను ఎన్నుకున్నారు. నెలనెలా వెన్నెల నిర్వాహకులు ఏఎస్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న శేషగిరిరావు

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడు పోలేపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కవి, రచయిత మేడగాని శేషగిరిరావుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో సోమవారం నిర్వహించిన యశస్వి శ్రీ వేణుగోపాల్‌రావు స్మారక పురస్కారం శేషగిరిరావుకు లభించింది. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మం స్పోర్ట్స్: ఖమ్మం కవిరాజ్ నగర్‌లోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వివిధ విభాగాల్లో రగ్బీలో ఎస్.అమూల్య జాయిస్, ఈ.వరుణ్, కృషిత, యు.కీర్తన్‌బాబు, స్కేటింగ్‌లో దారా మిథిలేష్, బాస్కెట్‌బాల్‌లో కె.చరణ్‌నాయుడు, ఉషూలో జి.సాత్విక్ నాయుడు ఎంపికయ్యారని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం ఎస్.ఝెగరాంకీ తెలిపారు. విద్యార్థులను ఏజీఎం, ప్రిన్సిపాల్ ఎస్.అమలోద్భవితో పాటు ప్రవీణ్‌కుమార్, మాధవరావు, రాజ్‌కుమార్, కిషోర్, చందు అభినందించారు.

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు..



హాసిని

ఖమ్మం స్పోర్ట్స్: ఇటీవల జరిగిన అండర్–17 వాలీబాల్ ఎంపిక పోటీల్లో ఖమ్మం వీవీసీ స్కూల్ విద్యార్థి జి.హాసిని ప్రతిభ చాటి రాష్ట్ర జట్టులో స్థానం సాధించింది. ఈనెల 6నుంచి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న పోటీలకు హాజరుకానున్న ఆమెతో పాటు కోచ్ ఎండీ.అక్బర్ అలీని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందించారు.

'బిల్లులు అడిగితే అరెస్టులా..?'



కామేపల్లి: పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

నేలకొండపల్లి: బిల్లులు అడిగితే అరెస్టులు చేయిస్తారా అని సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గండు సతీష్ ప్రశ్నించారు. చలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా స్థానిక పోలీసులు తాజా మాజీ సర్పంచ్‌లను సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.

కామేపల్లి: హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు మండల మాజీ సర్పంచ్‌లు వెళ్లకుండా ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యాన ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మాజీ సర్పంచ్ మండలాధ్యక్షురాలు మూడ్ దుర్గాజ్యోతి, జర్పుల రామారావు ఉన్నారు.

తిరుమలాయపాలెం: పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ తాజా మాజీ సర్పంచ్‌లు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం సహకార సంఘం పరిధిలో వీవీపాలెంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు వైస్ చైర్మన్ రావేళ్ల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఏఈఓ బి.శరణ్యయి, మానటరింగ్ అధికారి అనంతలక్ష్మి, డైరెక్టర్లు గొడ్ల సుగుణ, నాయకులు కాపా ఆదినారాయణ, సత్యం, పుల్లయ్య, రాజా, సంఘం కార్యదర్శి ఐతగాని తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ, ఆర్థికసాయం

ఖమ్మంఅర్బన్: కాంగ్రెస్ పార్టీని, తనను నమ్ముకుని రాజకీయాల్లో చురుగ్గా పని చేసిన కార్యకర్త చింతల సుజాత మృతి తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 8వ డివిజన్‌కు చెందిన సుజాత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈమేరకు సోమవారం ఆమె కుటుంబాన్ని ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి మంత్రి పరామర్శించారు. అలాగే, రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన ఆయన భవిష్యత్‌లోనూ సుజాత కుటుంబానికి అండగా నిలుస్తామని, ఆమె పిల్లల భవిష్యత్ బాధ్యత స్వీకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ కుటుంబాన్ని కూడా మంత్రి, ఎంపీ పరామర్శించారు.

రైతుల సమస్యలపై వినతి..

కూసుమంచి: రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి తోటకూరి రాజు, నాయకులు ఎడవెల్లి రమణారెడ్డి, గురుమూర్తి, గంగాధర్, గన్యానాయక్, కర్ణబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

తిరుమలాయపాలెం: గామాల్లో సీసీ రోడ్లు, ప్రహరీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్, అశోక్‌లు సోమవారం ఎంపీ రఘురాంరెడ్డికు వినతిపత్రం అందజేశారు. రఘునాథపాలెం, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు, సుబ్లేడు సివిల్ ఆస్పత్రి ప్రహరీ, సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

కోతుల నుంచి రక్షించాలి

ఖమ్మంరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయని, అధికారులు తక్షణమే స్పందించి వీటి బారి నుంచి ప్రజలను రక్షించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కోతులపై నియంత్రణ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

అమరవీరులకు నివాళి

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్లలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) కార్యాలయంలో సోమవారం అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి కేలోత్ లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి కె. నరసయ్య, రామనాథం, మంగతాయి, బాబు, కృష్ణ, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య, పురుషోత్తం ఉన్నారు.

గ్రీవెన్స్‌కు ఎందుకు హాజరుకావడం లేదు?

- ఫోన్లు చూసుకునేందుకు సమావేశాలకు రావద్దు
- కేఎంసీ గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ



అధికారులకు సూచనలిస్తున్న శ్రీజ

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకునే గ్రీవెన్స్‌కు అధికారులు ఎందుకు హాజరుకావడం లేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కేఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ డాక్టర్ పి.శ్రీజ ప్రశ్నించారు. సోమవారం కేఎంసీ కార్యాలయంలో నగర ప్రజల నుండి ఇన్‌చార్జ్ కమిషనర్‌గా డాక్టర్ పి.శ్రీజ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులు గ్రీవెన్స్‌కు ఎందుకు రాలేదని, ప్రతీ గ్రీవెన్స్‌కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలన్నారు. గ్రీవెన్స్‌కు వచ్చిన అధికారులు ప్రజల సమస్యలను వినాలని, అధికారి మాట్లాడేటప్పుడు వినకుండా ఫోన్‌లు చూస్తుంటే సహించమన్నారు. ఫోన్లు చూసుకోవాలంటే బయటకు వెళ్లి చూసుకోవాలని, లేకుంటే తాను చెప్పేది వినాలని ఓ అధికారిని హెచ్చరించారు. ప్రజావాణికి వచ్చే అర్జీలు సత్వరమే పరిష్కరించాలన్నారు. మామిళ్లగూడెం ప్రాంతం నుంచి వచ్చిన దరఖాస్తుదారుడు తన ఇంటి వద్ద చెట్టు కూలిపోయే స్థితిలో ఉందని, తొలగించాలని కోరడంతో తక్షణమే పరిశీలించాలని శానిటేషన్ సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. కేఎంసీ గ్రీవెన్స్‌కు మొత్తం 22 అర్జీలు రాగా.. వాటిలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాలకు అధికంగా వచ్చాయి.

కోతుల కోసం పండ్ల మొక్కలు



మొక్క నాటుతున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: డంపింగ్‌యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, బయో మైనింగ్‌తో శుభ్రమైన స్థలంలో కోతుల కోసం పండ్ల మొక్కలను పెంచుతున్నట్టు మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. సోమవారం దానవాయిగూడెం డంపింగ్‌యార్డ్‌ను మేయర్ సందర్శించారు. బయోమైనింగ్‌తో ఇప్పటి వరకు శుభ్రం చేసిన స్థలంలో నాటుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా పేరుకపోయిన వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా తొలగిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ వ్యర్థాలను శుభ్రం చేయిస్తున్నామన్నారు. వ్యర్థాలను తొలగించిన స్థలంలో 10 వేల మొక్కలను నాటుతున్నట్లు వివరించారు. కోతుల ఆహారశాలగా ఉపయోగపడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

కేఎంసీ ఉద్యానవన అధికారిగా రాధిక

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యానవన అధికారిగా బెల్లం రాధికను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అటవీశాఖలో ఖమ్మం అటవీ రేంజ్ అధికారిణిగా విధులునిర్వర్తిస్తున్న రాధికను డిప్యూటేషన్‌పై కేఎంసీ ఉద్యాన అధికారిణిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిషోర్ ఉత్తర్వులు ఇచ్చారు. సంవత్సరం పాటు రాధిక కేఎంసీ ఉద్యానవన అధికారిగా పనిచేయనున్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సుబ్బయ్య

ఖమ్మం మామిళ్లగూడెం: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల జిల్లా సంఘం డిమాండ్ చేసింది. సంఘ జిల్లా అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య అధ్యక్షతన సోమవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య మాట్లాడుతూ.. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి తాళూరి వేణు, ఉపాధ్యక్షుడు జనార్దన్, పూర్ణ చంద్రరావు, సాంబశివరావు, దుర్గాదేవి, కాజామొహినుద్దిన్, డీకే శర్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న డీవైఎస్‌ఓ

ఖమ్మం స్పోర్ట్స్: మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్–17, 19 ఉషూ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. అండర్–19లో ఎం.రాకేష్, అండర్–17లో బి.ప్రేమ్‌కుమార్ మొదటి స్థానంలో నిలువగా, బాలికల అండర్–19లో జి.సాయిత్రిష రెండో స్థానం దక్కించుకుంది. అలాగే, కె.నైపీ, బి. అభిలాస్, బి.వంశీ, డి.నరేన్, జె.హర్షన్‌కెఫా కూడా పతకాలు సాధించారు. క్రీడాకారులను డీవైఎస్‌ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె.నర్సింహమూర్తి, ఎం.డీ.మూసాకలీం, కోచ్ పరిపూర్ణాచారి అభినందించారు.

ఆర్థికసాయం

ఖమ్మంమయూరిసెంటర్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ హమాలీ కార్మికుడికి సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు కార్మికుడు దాసరి ఐలయ్యకు సంఘం ఖమ్మం టూ టౌన్ కమిటీ రూ.10 వేలు నగదు అందజేసింది. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు (సీఐటీయూ) వై.విక్రమ్, అధ్యక్ష కార్యదర్శులు గౌడుగు సైదులు, సీతయ్య, నాయకులు అరిగ బీరప్ప, ఆకుల వెంకటేశ్వర్లు, బడిసే రామకష్ణ, శనిగారపు శ్రీను, బడిక నరసింహారావు పాల్గొన్నారు.

ఆదర్శ రైతుల కమిటీ ఎన్నిక

నేలకొండపల్లి: ఆదర్శ రైతుల మండల కమిటీ అధ్యక్షుడిగా దేవరశెట్టి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తేజావత్ శివాజీ, మక్తాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుడిబోయిన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా పెద్దపాక ముత్తయ్య, సలహాదారులుగా తెల్లాకుల అప్పారావులతో పాటు 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి


ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించే రాష్ట్ర గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్ కోరారు. సోమవారం కళాక్షేత్రంలో జరుగుతున్న సమ్మేళన పనులను ఆయన పరిశీలించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్రం, శ్రీనివాస్‌నాయక్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

'కార్తీక' సందడి

ఖమ్మంగాంధీచౌక్: కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా నగరంలోని ట్రంకు రోడ్‌లోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. మహిళలు ఆలయంలో కార్తీక దీపాలను వెలిగించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు, అర్చకులు వీరభద్రరావు, కృష్ణ శర్మ, పరిషత్ ప్రతినిధి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కూసుమంచి: కూసుమంచిలోని శివాలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. అర్చకులు శేషగిరి శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ మధురానగర్‌లోని సాయి మందిరంలో శివలింగ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



కూసుమంచిలో..

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని ప్రగతిఫ్రెడ్ సముదాయంలో తుంగరుర్తి యుగంధర శర్మ ప్రధాన పూజారి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం, మహారుద్రయాగం నిర్వహించారు.



ఖమ్మంఅర్బన్: ప్రతిష్ఠ పూజలు చేస్తున్న భక్తులు



రఘునాథపాలెం: మహారుద్రాభిషేకం..